సూర్య

www.suryaa.com

17వ వసంతంలోకి

నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

బుధవారం 27, డిసెంబర్ 2023 పేజీలు - 8


# పలు కేసులలో జరిమానాలు విధించిన న్యాయమూర్తి

## ఒక్కరోజులోనే వివిధ రకాలైన 60 కేసులలో

## తీర్పు వెల్లడించిన న్యాయమూర్తి

## హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ మారుతీ ప్రసాద్...

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ః మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రాఫిక్ రూల్స్‌ను ఉల్లంఘించి వాహనాలు నడపటం, జూదం ఆడటం, చిన్న, చిన్న విషయాలలో వివాదాలు సృష్టించుకుని పలు కేసులలో నిందింతులకు జరిమానాలు విధిస్తూ హుజూర్‌నగర్ జూనియర్ సివిల్ జడ్జి మారుతీ ప్రసాద్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఒక్క రోజులోనే వివిధ రకాలైన 60 కేసులలో నిందితులు న్యాయమూర్తి ఎదుట తమ, తమ నేరాలను అంగీకరించడంతో వారికి 70,500 రూపాయల జరిమానా విధిస్తూ తీర్పులను వెలువరించారు. జరిమానా పైకమును ప్రభుత్వ ఖజానాకు జమ చేయాలని ఆ తీర్పులలో పేర్కొన్నారు.

# 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

## ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు ప్రజాపాలన కార్యక్రమం....

### సన్నాహక సమావేశంలో పాల్గొన్న నీటి పారుదల శాఖా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్ల భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి, వెంకట్‌రెడ్డి

### రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత,జౌళీ శాఖ మంత్రి, ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు







**ఉమ్మడి జిల్లా బ్యూరో**

ఈ నెల 28 నుంచి జనవరి 6 వరకు నిర్వహించనున్న "ప్రజాపాలన" కార్యక్రమాన్ని బాధ్యతగా నిర్వహించి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలని, ప్రతి ఒక్కరి దరఖాస్తు స్వీకరించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు సూచించారు. మంగళవారం నల్లగొండ పట్టణంలోని ఎంఎన్ఆర్ కన్వెన్షన్ హాలులో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు, అధికారులతో ప్రజాపాలన కార్యక్రమం ముందస్తు సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తో కలిసి ఆయన సన్నాహక సమావేశానికి హాజరైనారు. ఈ సందర్భంగా సన్నాహక సమావేశానికి అధ్యక్షత వహించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ అక్ష్యమని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఆరు గ్యారెంటీల పథకాల అమలు కోసం రాష్ట్ర మంత్రి వర్గం, జిల్లా కలెక్టర్లతో సమావేశమై దిశా నిర్దేశం చేశారని అన్నారు. ఈ నెల 28వ తేదీ నుండి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించే ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తుల స్వీకరణ పకడ్బందీగా చేపట్టాలని, ప్రణాళిక బద్ధంగా దరఖాస్తులు స్వీకరించాలని, అందుకోసం ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, ఎక్కడా ఎలాంటి సంఘటన జరగకుండా చూడాలని, బాధ్యతాయుతంగా ప్రభుత్వ లక్ష్యాన్ని నెదవేర్చాలని, అందరికీ సౌకర్యంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని, దరఖాస్తులు నింపే విధంగా యంత్రాంగాన్ని సమాయత్తం చేసుకోవాలని, అలాగే హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసుకోవాలని,సాధారన దరఖాస్తుల కోసం ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసుకోవాలని, రద్దీ ఎక్కువ ఉన్న చోట టీములను పెంచాలని, రాష్ట్ర ప్రభుత్వ ప్రథమ కార్యక్రమాన్ని అందరూ సమన్వయ భాగస్వామ్యంతో విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు.రాష్ట్ర నీటి పారుదల శాఖల మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడతూ వంద రోజులలో ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని అన్నారు. ప్రజలకు హామీ ఇచ్చిన విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళుతున్నదని, ప్రభుత్వ ఉద్దేశాలను అధికారులు నెరవేర్చాలని అన్నారు. ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో రెండు పథకాలు ఇప్పటికే అమలు చేస్తున్నామని, యావత్ తెలంగాణలో మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు ప్రయాణం, అందరికీ ఆరోగ్య రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద 10 లక్షల వరకు ఉచిత వైద్యం ప్రారింభినట్లు తెలిపారు. 500 రూపాయలకే గ్యా స్ సిలిండర్ ఇచ్చే కార్యక్రమం త్వరలో మొదలుపెడతామని ఈ సందర్భంగా తెలిపారు. ప్రజల సంక్షేమ కార్యక్రమాల విషయంలో పారదర్శకంగా, ప్రజాస్వామ్యయుతంగా ఉంటామని, అధికారులు కూడా న్యాయంగా ధర్మంగా చట్టపరంగా ముందుకెళ్లాలని అన్నారు. ప్రజాపాలన కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తుల ఆధారంగానే ఆరు గ్యారెంటీలు అమలు అవుతాయని, ప్రజలకు ఇబ్బందులు

మిగతా 2లో

# 6 గ్యారెంటీల అమలు పట్ల చిత్తశుద్ధితో ఉన్నాం

## రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడి వెంకట్‌రెడ్డి




**నల్లగొండ జిల్లా బ్యూరో**

కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని 6 గ్యారెంటీల అమలు పట్ల చిత్తశుద్దితో ఉన్నామని రోడ్లు, భవనాలు శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన సదస్సుకు వచ్చిన సందర్భంగా ఏర్పాటు చేసిన పాత్రికేముల సమావేశంలో మాట్లాడుతూ ఏర్పడ్డ రెండు రోజుల్లోనే రెండు హామీలను నెరవేర్చామని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇందిరమ్మ రాజ్యస్థాపన ద్వారా ప్రతి నిరుపేదకు అండగా ఉంటామని, గత పాలనలో విధ్వంసమైన తెలంగాణను కాంగ్రెస్ పార్టీ సరిచేస్తుందని, రాచరిక పాలన పోయి ప్రజల తెలంగాణ వచ్చిందని 10 యేండ్ల పాలలనో పాన్ డబ్బాలో గంజాయి, విచ్చలవిడిగా బార్లు, వైన్స్ పల్లెకు 10 బెల్టు షాపులతో అరాచక పాలన చేశారని అన్నారు. పోరాటాల గడ్డ నల్లగొండను, బిఆర్ఎస్ నాయకులు శాండ్ మాఫియా, ల్యాండ్ మాఫియాగా మార్చేశారని, ఇప్పుడు మీరందరు కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశారు. అద్భుతమైన అభివృద్దితో నల్లగొండ జిల్లాను నెంబర్ 1 గా చేసుకుందామన్నారు. ప్రజాపాలన కి వచ్చే ప్రజలకి అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజల మనసు చురగొనాలి, ప్రతిపేద ఏ ఇబ్బంది లేకుండా, సుఖంగా, సంతోషంగా, సమానత్వంతో జీవించడమే ఇందిరమ్మ రాజ్యం అని అన్నారు. మనందరం కలిసి ఇందిరమ్మ రాజ్యాన్ని స్థాపిద్దాం... పోరాడి తెచ్చుకున్న తెలంగాణను దేశంలో నెంబర్ 1 గా మార్చుకుందాం, బిఆర్ఎస్ పార్టీ విడుదల చేసింది స్వేద పత్రం కాదు పెద్ద సోది పత్రం, పది సంవత్సరాలుగా బిఆర్ఎస్ నాయకులు తిన్న లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోపిడీ పత్రం పేరుతో ప్రజల ముందు పెడతామన్నారు.

# పాత గుట్టలో

# ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి సన్నిధిలో మంగ వారం క్షేత్రపాల కుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళారులు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాల లతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవ మూర్తులకు అభిషేకించి అర్పించారు.పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. అనుబంధ రామలింగేశ్వరుడిని కొలిచి చరమూర్తులను పంచామృతాలతో అభిషేకించి బిల్వ పత్రాలతో అర్పించారు. మంగళవారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఆదాయం 54,64,760.

సూర్య



# ఆలిండియా 14వ మహాసభలను జయప్రదం చేయండి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 28, 29, 30 తేదీలలో కలకత్తాలో జరిగే ఆలిండియా 14వ మహాసభలను జయప్రదం చేయండి. కుక్కదువ సోమయ్య భువనగిరి బార్ అసోసియేషన్ ఉపాధ్య క్షులు (ఐలు) జిల్లా ఉపాధ్యక్షులు డిసెంబర్ 28, 29, 30 తేదీలలో కలకత్తాలో జరిగే ఆలిండియా 14వ మహాసభలను జయప్రదం చేయాలని భువనగిరి బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు, అఖిల భారత న్యాయ వాదుల సంఘం (ఐలు) జిల్లా ఉపాధ్యక్షులు కుక్క దువ సోమయ్య న్యాయవాదులకు పిలుపునిచ్చారు. భువనగిరిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ డిసెంబర్ 28 నుండి 30 వరకు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలోని కోలకత్త పట్టణ కేంద్రంలో నిర్వహిస్తున్నారని, ఈ మహాసభలకు దేశంలోని అన్ని రాష్ట్రాలకు చెందిన న్యాయవాదులు పెద్ద ఎత్తున హాజరై దేశవ్యాప్తంగా న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సవివరంగా చర్చించి భవిష్యత్తు కార్యక్రమం రూపొందించనున్నట్లు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం కోసం రక్షణ చట్టాన్ని వెంటనే ఏర్పాటు చేయాలని, భవిష్యత్తు కాలంలో న్యాయవాదుల సంక్షేమం కోసం పోరాటాలు నిర్వహించే భవిష్యత్తు కర్తవ్యాలను ఈ జాతీయ మహాసభలు భవిష్యత్ కర్తవ్యాలను ఎంచుకుంటుందని న్యాయవాదులు తమ సమస్యలకు వ్యతిరేకంగా ఐక్యం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా కమిటీ సహాయ కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, చింతల రాజశేఖర్ రెడ్డి, బొడ్డు కిషన్, ఐలయ్య, మల్లేష్, చింతల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వకర్మ యోజన సద్వినియోగం చేసుకోవాలి

## పివి శ్యామ్ సుందర్ రావు

## యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భువనగిరి మండలం బొల్లెపల్లి గ్రామంలో పిఆర్ ఫౌండేషన్ చైర్మన్ యాదాద్రి బిజెపి జిల్లా అధ్యక్షులు పి.వి శ్యామ్ సుందర్ రావు సహకారంతో ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన ఉచిత నమోదు కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ ప్రధాని ప్రవేశ పెట్టిన విశ్వకర్మ యోజన ద్వారా 18 చేతి వృత్తుల వారు సద్వినియోగం చేసుకోవాలని, ప్రతి మండల కేంద్రంలో ఉచిత నమోదు కార్యక్రమం ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అశోక్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొత్తపెల్లి చంద్రశేఖర్, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి బుగ్గ దేవేందర్, భూత ఆనంచర్ల బాల నరసింహ, గాదె శివప్రసాద్, నువ్వుల పద్మ సురేష్ మహేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘం మండల అధ్యక్షులుగా చంద్రశేఖర్

శాలిగౌరారం, మేజర్‌న్యూస్ ః శాలిగౌరారం మండల ఫోటో వీడియో గ్రాఫర్ల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా తాళ్ళూరి వెంకన్న, రంగు వీరయ్య, నిమ్మల యాదగిరి , మండల అధ్యక్షులుగా కోక చంద్ర శేఖర్(గురజాల) ఉపాధ్యాక్షులు మాధగోని వెంకట్, ప్రధాన కార్యధర్శిగా తాళ్ళూరి రమేష్, సహాయ కార్యదర్శిగా బుశిగంపల శ్రీను, కోశాదికారిగా బట్ట లక్ష్మణ్‌తో పాటు మరో 10 మంది సభ్యులను ఎన్నుకున్నారు.



## ఏఐటియుసి ఆధ్వర్యంలో

# పెరిగిన రేషన్ షాప్ హామాలీల రేట్లు




నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : నల్లగొండ జిల్లాలో రేషన్ షాపులకు బియ్యం దిగుమతి హామాలి రేట్లు 8 రూపాయల నుంచి 12 రూపాయలకు పెరిగినట్లుగా సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఏఐటీయూసీ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. మంగళవారం నల్లగొండలోని ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్, సివిల్ సప్లై హామాలి యూనియన్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో డీలర్ సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు కార్యదర్శి సత్యనారాయణ, ఏఐటియుసి కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో చర్చలు జరపడం జరిగింది. ప్రతి 2 సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెరిగే విధంగా గతంలో ఉన్న ఎనిమిది రూపాయలను 12 రూపాయలకు పెంచుతూ డీలర్లు అంగీకరించడం జరిగిందనీ దేవేందర్ రెడ్డి తెలిపారు. హమాలీలకు సమగ్ర చట్టం రూపొందించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రేషన్ షాప్ లో దిగుమతి హామాలిని కూడా ప్రభుత్వమే చెల్లాయించే విధంగా చర్యలు తీసుకోవాలని బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పారేపల్లి నాగరాజు జిల్లా ప్రధాన కార్యదర్శి వైద్యుల సత్యనారాయణ జిల్లా కోశాధికారి కోటగిరి సూర్యనారాయణ నల్లగొండ డివిజన్ అధ్యక్షులు పులిచింతల సత్తిరెడ్డి దేవరకొండ డివిజన్ అధ్యక్షులు కోర్రా శంకర్ నాయక్ మరియు సివిల్ సప్లై హమాలీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దొనకొండ వెంకటేశ్వర్లు, మహేష్, శ్రీను, భద్రయ్య, సత్యం, రాము, మధు, బుచ్చయ్య అశోక్, శ్రీశైలం పుల్లారావు కొండల్ కోటేశ్వరరావు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# నీల యాదయ్య మృతి టిడిపికి తీరని లోటు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిడిపి మండల అధ్యక్షులు నీల యాదయ్య బుధవారం గుండెపోటుతో మృతి చెందారు. ఈసందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాపోలు నర్సింహా, టిడిపి రైతు సంఘం రాష్ట్ర నాయకులు తాళ్ళపల్లి సత్తిరెడ్డి, తెలుగు యువత మండల అధ్యక్షులు మీర్జా ఫజల్ బేగ్ నీల యాదయ్య మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# 'ప్రజాపాలన' కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహణకు ఏర్పాట్లు చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

కలగకుండా ఎక్కువ మంది ఉన్నచోట ముందే జాగ్రత్తలు చేసుకోవాలని, పెద్ద గ్రామ పంచాయితీలలో, మున్సిపల్ వార్డులలో క్యూలైన్లు ఏర్పాటుచేసి ఎక్కువ కౌంటర్లతో నియంత్రించాలని తెలిపారు. గత ప్రభుత్వం లో ఉమ్మడి నల్లగొండ జిల్లాకు నీటిపారుదల రంగంలో అన్యాయం జరిగిందని, గత పదేళ్లలో ఒక ఎకరానికి కూడా నీరు తీసుకురాలేదని, ఈ ప్రభుత్వం అలాకాకుండా నీటి పారుదల రంగానికి ప్రాధాన్యత నిచ్చి పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తుందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రేషన్ బియ్యం సంబంధించి ప్రతి కిలో బియ్యాన్ని 39 రూపాయలు వెచ్చించి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందస్తున్నామని, దురదృష్టం ఏమిటంటే ఆ బియ్యం రీసైక్లింగ్ అవుతుందని, పౌల్ట్రీలకు వెళుతున్నదని, ఇది దుర్మార్గమైన విషయమని, రీసైక్లింగ్ లో చేస్తున్న అసాంఘిక శక్తుల పట్ల కఠినచర్యలు తీసుకుంటామని అన్నారు. రేషన్ సరఫరా విషయంలో ప్రక్షాళన చేస్తామని నిబంధనలు కఠినంగా అమలు చేస్తామని అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.... అభయ హస్తం కింద ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలు ప్రారంభించుకున్నామని తెలియజేస్తూ, పాలసీలను ప్రజాప్రతినిధులమైన మేము తయారు చేస్తామని, వాటిని ప్రతి పేదవారికి అందించేది మీలాంటి అధికారులేనని అన్నారు. పటిష్టమైన ఏర్పాట్లతో , తగిన టీములతో ప్రజా పాలన దరఖాస్తులు స్వీకరించాలని, దరఖాస్తులు నింపేందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. మంచినీటి సౌకర్యం, టెంట్లు, కుర్చీలు, వసతుల ఏర్పాటు చేయాలని, అలాగే ఆరోగ్య సిబ్బంది కూడా అందుబాటులో ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గిరిజన గ్రామ పంచాయితీలలో దరఖాస్తులు ఎవరు కూడ మిస్ కావద్దని, అందుకు తగిన ఏర్పాటు చేయాలని సూచించారు. రాష్ట్రాన్ని గాడిలో పెడుతూ పేదవాని వద్దకు ప్రభుత్వ పథకాలు తీసుకుపోవాలనేదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. అందరం భాగస్వాములమై తెలంగాణను బాగు చేసే విషయంలో భాగస్వాములము కావాలని, నిర్బంధ పాలన నుండి ప్రజా పాలన దిశగా నడుద్దామని అన్నారు. అధికారులు ఎక్కువసేపే పనిచేయాలని తెలంగాణ పునర్నిర్మాణంలో పాలుపంచుకోవాలని అన్నారు. జిల్లాలో యువతను పెడదారి పట్టించే బెల్టు షాపులు, గంజాయి అమ్మకాలపై పోలీసులు ఎక్కువ శ్రద్ధ పెట్టాలని, ఇసుక, గంజాయి, వైన్ మాఫియాలపై కఠిన చర్యలు తీసుకొవాలని అన్నారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అన్ని ఏర్పాట్లు చేస్తామని, అందరికీ అందుబాటులో ఉంటామని అన్నారు. ఈ సందర్భంగా నల్లగొండ జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఈనెల 28 నుండి జనవరి 6 వరకు నిర్దేశించిన షెడ్యూల్డ్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంతటా గ్రామ పంచాయితీలలో మున్సిపాలిటీలలో మొత్తం 151 టీమ్స్ ఏర్పాటు చేసామని అన్నారు. 844 గ్రామ పంచాయితీలలో 112 టీమ్‌స అలాగే ఎనిమిది మున్సిపాలిటీలలో 182 వార్డులలో 39 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ సి.హెచ్.ప్రియాంక మాట్లాడుతూ జిల్లాలో ఈ నెల 28 నుండి జనవరి 6 దరకు నిర్దేశించిన షెడ్యూల్డ్ ప్రకారం ప్రజా పాలన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని జిల్లా అంత టా 58 టీమ్స్ ఏర్పాటు చేసామని 475 గ్రామ పంచాయితీలలో 46 టీమ్స్ అలాగే ఐదు మున్సిపాలిటీలలో 141 వార్డులలో 12 టీమ్స్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రజా పాలనలో మహాలక్ష్మి, రైతుభరోసా, గృహ, జ్యోతి, ఇందిరమ్మ ఇండ్లు, అలాగే చేయూత పథకాలకు సంబంధించిన ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరిస్తామని పేర్కొన్నారు. ప్రతి రోజు 2 షిఫ్టులలో ఉదయం 8 నుండి మధ్యాహ్నం 12 వరకు అలాగే మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. ముందుగా నిర్దేశించిన కార్యక్రమాల షెడ్యూల్ ప్రకారం అధికార బృందాల చే గ్రామసభలు నిర్వహిస్తామని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే యాదాద్రి భువనగిరి జిల్లాలో చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమం ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమాన్ని పకడ్బందీ ఏర్పాట్లతో ప్రజల వద్దకు తీసుకెళ్తున్నామని, ప్రభుత్వం ఆశించే లక్ష్యాలను నెరవేరుస్తామని తెలిపారు. 2లక్షల, 18 వేల 807 కుటుంబాలకు సంబంధించి మున్సిపాలిటీలలో 14, గ్రామీణంలో 37 కలిపి మొత్తం 51 టీములతో ప్రజాపాలన మకార్యక్రమం ద్వారా ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, ఇందుకోసం 1961 కౌంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. రేపటినుండి గ్రామాలలో, మున్సిపల్ వార్డులలో ప్రచార కార్యక్రమం నిర్వహిస్తామని, గ్రామసభలో ఎవరైనా దరఖాస్తుదారులు ఇవ్వకపోతే వారి వద్ద నుండి తిరిగి తీసుకుంటామని, ఎవరైనా ఆ సమయంలో రాకపోయినా తర్వాత కూడా వారి వద్ద నుండి స్వీకరిస్తామని తెలిపారు. సన్నాహక సమావేశంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, బాలు నాయక్, వేముల వీరేశం, నల్లమాద పద్మావతి, బి.లక్ష్మారెడ్డి, కె.జయవీర్‌రెడ్డి, మందుల సామేల్, నల్లగొండ జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, యాదాద్రి భువనగిరి కలెక్టర్ హనుమంతు కే.జెండగే, సూర్యాపేట ఇంచార్జి కలెక్టర్ సి.హెచ్. ప్రియాంక, నల్లగొండ ఎస్.పి. నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ లు రెవెన్యూ జె. శ్రీనివాస్, భాస్కర్ రావు, వెంకట్‌రెడ్డిలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ని కలిసిన కాంగ్రెస్ నాయకులు



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్ పోచంపల్లి కేంద్రానికి చెందిన అర్బన్ బ్యాంక్ వైస్ చైర్మన్ సూరపల్లి రమేష్ మంగళవారం హైదరాబాదులో రాష్ట్ర స్పీకర్ గడ్డం ప్రసాద్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భోగస్వామి, రాపోలు శ్రీనివాస్, కట్కూరి పాండు, సూరపల్లి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డికి భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలి



శాలిగౌరారం, మేజర్‌న్యూస్ : తెలంగాణలో కాంగ్రేస్ బలోపేతానికి కృషి చేస్తున్న మండల కేంద్రానికి చెందిన రాష్ట్ర కాంగ్రేస్ పార్టీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డికి కాంగ్రేస్ అధిష్టానం భువనగిరి ఎంపీ టికెట్ ఇవ్వాలని టీపీసీసీ నాయకులు వేముల గోపీనాధ్ అన్నారు. మంగళవారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ 2007 నుండి కాంగ్రేస్ పార్టీలో క్రియా శీలకంగా పనిచేస్తూ ఏఐసీసీ రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో 3 రాష్ట్రాలలో యూత్ కాంగ్రేస్ బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థుల గెలుపుకోసం అహ ర్నిశలు పని చేసిన చామల కిరణ్ కుమార్ రెడ్డికి ఎంపీ టికెట్ ఇచ్చి సముచిత స్థానాన్ని కాంగ్రేస్ పార్టీ అధిష్టానం కల్పించాలన్నారు.

# క్రిస్మస్ వేడుకల విజయవంతానికి కృషి చేసిన వారికి ధన్యవాదాలు

## బాప్టిస్ట్ చర్చి పాస్టర్ వి.ఏసయ్య



కోదాడ రూరల్, మేజర్‌న్యూస్ : నయా నగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో క్రిస్మస్ వేడుకల విజయవంతానికి కృషి చేసిన వారికి పాస్టర్ వి ఏసయ్య ధన్యవాదాలు తెలిపారు. నూతన సంవత్సర వేడుకల విజయవంతానికి బాప్టిస్ట్ సంఘ సభ్యులు కృషి చేయాలని ఆయన కోరారు.

# పొరళ్ళ జయమ్మ మృతి పట్ల సంతాపం

## పాస్టర్ వి.ఏసయ్య

## క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి.జానకి ఏసయ్య





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : భవానీ నగర్‌లో నివాసం ఉంటున్న బాప్టిస్ట్ సంఘం సీనియర్ సభ్యురాలు పొరళ్ళ జయమ్మ మృతి పట్ల పాస్టర్ వి ఏసయ్య, క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యురాలు వి జానకి ఏసయ్య సంతాపం తెలిపారు. జయమ్మ సేవలను కొనియాడారు. కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు. పాస్టర్లు ప్రసాద్, శాంతవర్ధన్, విజయ్ ఆనంద్, అజయానంద్, మోజెస్, రత్నం పాల్గొన్నారు.

# దోరేపల్లి తరుణ్ మృతి బాధాకరం

## నల్లగొండ జిల్లా ఎమ్మెల్సీ



హాలియా, మేజర్‌న్యూస్ : పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దోరెపల్లి వెంకటేశ్వర్లు రెండవ కుమారుడు తరుణ్ నిన్న రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారు. వారి నివాసంలో వారి పార్థీవ దేహాన్ని సందర్శించి, పూలమాలలు వేసి నివాళులు ఎమ్మెల్సీ యం.సి కోటిరెడ్డి అర్పించినారు. దోరేపల్లి తరుణ్ మృతి పట్ల శాసన మండలి సభ్యులు దిగ్భ్రాంతికి గురయ్యారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన తరుణ్ మృతి బాధాకరమని అన్నారు. ఎమ్మెల్సీతో పాటు అనుముల మండల ఎంపీపీ సుమతి పురుషోత్తం, జిల్లా మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు వర్ర వెంకట్ రెడ్డి, హాలియా పట్టణ బి.ఆర్.యస్ పార్టీ అధ్యక్షుడు వడ్డే సతీష్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ హలీం, అంజాద్ ఖాన్, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయ కులు గుంటుక మధు సూదన్ రెడ్డి, షేక్ మక్బుల్, హాజారిగూడెం ఉపసర్పంచ్ జలీల్, 11వ వార్డు అధ్యక్షులు చెన్నయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

# కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే



నార్కట్‌పల్లి, మేజర్‌న్యూస్ : నార్కట్‌పల్లి మండలం గోపలాయపల్లి గ్రామ పరిధిలో కొండపైన స్వయంబుగా వెలసిన శ్రీవారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో నిర్వహించిన స్వామివారి కళ్యాణ మహోత్సవంలో ముఖ్య అతిథిగా నకిరేకల్ ఎమ్మె ల్యే వేముల వీరేశం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకి దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు కోమటిరెడ్డి మోహన్ రెడ్డి స్వాగతం పలికారు. రుక్మిణి సత్యభామ సమేత శ్రీ కృష్ణుని కళ్యాణ మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు ఎమ్మెల్యేకి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం దేవస్థాన పరిసర ప్రాంతాల్లో కలియ తిరుగుతూ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య, వట్టిమర్తి సర్పంచ్ బుర్రి రవీందర్ రెడ్డి, వివిధ హెూదాలలో ఉన్న నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## మాజీ ఎమ్మెల్యే యాదగిరి రావు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టు పార్టీ చరిత్రలో అజేయంగా నిలుస్తుందని సిపిఐ రాష్ట్ర నాయకులు మాజీ ఎమ్మెల్యే ఉజ్జిని యాదగిరిరావు పేర్కొన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 99వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా మాల్ వెంకటేశ్వర్‌నగర్‌లో సిపిఐ జండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన



కార్యక్రమంలో మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం విరోచిత పోరాటాలు చేసిన ఘన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని గుర్తు చేశారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో, తెలంగాణ ఉద్యమ సాధనలో సిపిఐ పార్టీది ప్రత్యేక స్థానం అని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ అవలంబిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టేందుకు ప్రజలందరూ ఐక్యం కావాలని ఆయన పిలుపునిచ్చారు. దేశ సంపాదన మొత్తం కొద్దిమంది వ్యక్తులకు దోచిపెడుతూ పెట్టుబడిదారుల కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. దోపిడీ లేని మనిషి మనిషిగా బతికే సమసమాజ స్థాపన కోసం ఎర్రజెండా పోరాటం నిర్వహిస్తుందని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం దేశ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ నిరంతరం పోరాడుతుందని అన్నారు. పాలక ప్రభుత్వాలు ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.. అదేవిధంగా చింతపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పోలే వెంకటయ్య, సహాయ కార్యదర్శి పల్లపు లక్ష్మయ్య, సిపిఐ పార్టీ నాయకులు, కార్యవర్గ సభ్యులు తదితరులు ఉన్నారు.

# ప్రజల పక్షాన పోరాటమే అమరులకు ఘన నివాళి

## జెల్లెల పెంటయ్య, సిపియం జిల్లా కమిటి సభ్యులు



రామన్నపేట, మేజర్‌న్యూస్ : సిపియం మండల నాయకుడు పొట్లచెర్వు రాములు మూడవ వర్ధంతి సందర్భంగా సిపియం గ్రామ శాఖ ఆద్వర్యంలో స్మారక స్థూపానికి పూలమాల వేసి జోహార్లు అర్పించారు. ఈకార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రాములు ప్రజా సమస్యలపై అనేక పోరాటాల్లో పాల్గొని ప్రజల గొంతుకై నిలిచినవాడని, కళాకారుడిగా ప్రజల సమస్యలపై గొంతు విప్పి పాడి ఆడినాడని. రజక వృత్తిదారుల సమస్యలపై పోరాటం నడిపాడన్నారని చిన్న తనం నుండి నిబద్ధతగల సిపియం కార్యకర్తగా ఎదిగిరని, రాములు లేని లొటు పార్టీ ఉద్యమానికి తీరని లోటని, జెల్లెల పెంటయ్య అన్నారు. అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎగ్రామ శాఖ కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు అంతటి సత్తయ్య, కల్లూరి జంగయ్య, సాగర్ల శేఖర్, పొట్లచెర్వు రాధ,తండ సొమేషం, పొట్లచెర్వు శంకరయ్య, పొట్లచెర్వు శ్రీహరి, గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపులపై దాడులు కేసు నమోదు : ఎస్సై చందా వెంకటేశ్వర్లు



మండలంలోని పలు గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపు యజమానులు బెల్ట్ షాపులు నడుపుతున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు వచ్చిన ఫిర్యాదు పై మంగళవారం పలివేల ఇప్పర్తి గ్రామాలలో స్థానిక ఎస్సై చందా వెంకటేశ్వర్లు తన సిబ్బందితో బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించినారు. ఈ దాడులలో దొరికిన మద్యాన్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆదేశాలను అతిక్రమించి ఎవరైనా గ్రామాలలో అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు.

సూర్య



# భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః సామ్రాజ్యవాద వ్యతిరేక భూస్వామ్య పెట్టుబడుదారు వర్గాలకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాలు నిర్వహించిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) ది అని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహా రెడ్డి అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా దేవరకొండ సిపిఐ కార్యాలయంలో పార్టీ జెండాని ఎగురవేశారు. ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేవరకొండ మండలంలోని జిల్లాపల్లి, పడమటి పల్లి, ఎల్లారెడ్డి భావి, తూర్పుపల్లి, పాత్లవత్ తండా, తెలుగుపల్లి పలు గ్రామాల్లో పార్టీ జెండాలను ఆవిష్కరించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి నూనె రామస్వామి, పట్టణ కార్యదర్శి జూలూరి వెంకట్రాములు, మండల కార్యవర్గ సభ్యులు, వలమల్ల ఆంజనేయులు, గంగిడి రాంరెడ్డి, పల్లా రంగారెడ్డి, పడమటి పల్లి సర్పంచ్ కిన్నెర యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లి ః** అధికారం కోసం కాకుండా నీతిగా, నిజాయితీగా పేదప్రజల కోసం



పనిచేసేది ఒక్కక కమ్యూనిస్లులు మాత్రమేనని, కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు అన్నారు. సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంతో పాటు, మండలంలోని అనేక గ్రామాలలో అరుణ పతకాలు ఎగురవేసి కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద ప్రజల సమస్యలపై, దోపిడీ, పీడనలు లేని ఆర్థిక అసమానతలు లేని సమ సమాజం సిద్దించే వరకు, పేద ప్రజల తరుపున కమ్యూనిస్ట్ పార్టీ పోరాడుతూనే ఉంటుందని, నీతి, నిజాయితీ లతో పని చేసేది ఒక్క కమ్యూనిస్టులు మాత్రమేనని ఆయన అన్నారు. మండల కేంద్రంలో అరుణ పతకాన్ని పార్టీ సీనియర్ నాయకులు యడ్ల అంజిరెడ్డి ఆవిష్కరించగా, కార్యక్రమంలో సిపిఐ మండల నాయకులు కడియాల అప్పయ్య, కుందూరు వెంకట్‌రెడ్డి, అంబటి వెంకట్‌రెడ్డి, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు బెజ్జంల రమేష్, వీరాస్వామి, యేసుపాదం, చింతల చెర్వు పుల్లయ్య, పంగ గోవిందా, ఈద సైదులు, తదితరులు పాల్గొన్నారు.

**నల్గొండ టౌన్ :** ప్రజల సమస్యలపై అలుపెరుగని పోరాటాలు త్యాగాల తో సిపిఐ



నిర్మించబడి సమ సమాజ స్థాపన కై పోరాడాలని సిపిఐ జిల్లా పార్టీ కార్యదర్శి నెల కుంటి సత్యం పిలుపునిచ్చారు. పార్టీ 99వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నెల్లికండి సత్యం మాట్లాడుతూ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా అటు తర్వాత దేశంలో భూ సమస్యను ఎజెండా చేసుకుని దేశవ్యాప్తంగా భూ పోరాటాలు నిర్వహించి రైతులు శ్రామిక వర్గం పక్షంగా పోరాడుతున్న పార్టీ సిపిఐ అన్నారు.కేంద్రంలోని బిజెపి మతోన్మాదం నిరుద్యోగం అవినీతిని పెంచి పోషిస్తూ దేశంలో ప్రజాస్వామ్యం పౌర హక్కుల పై దాడులు చేస్తూ ప్రజల మీద అనేక భారాలు మోపుతున్న బిజెపిని బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ రాష్ట్రంలో కెసిఆర్ అహంకారపూరిత విధానాల వ్యతిరేకంగా ప్రజలు తీర్పునిచ్చారని నూతన ప్రభుత్వము ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రజాస్వామ్య బద్ధంగా పరిపాలన సాగాలని కోరారు సిపిఐ సీనియర్ నాయకులు మల్లెపల్లి ఆదిరెడ్డి మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలకు పోరాటాలకు పార్టీ శ్రేణులు పునరాంకితం కావాలని దోపిడి పీడన లేని సమాజాన్ని నిర్మించాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి బొలుగూరి నరసింహ నాయకులు లెనిన్ ముత్యాలు పందరి ఐతరాజు శంకర్ మదర్ యూసుఫ్ కౌసల్య మంజుల ధనమ్మ ఆదిలక్ష్మి పాల్గొన్నారు.

**నేరేడుచర్ల రూరల్ ః** సిపిఐ 99వ వార్షికోత్సవ సందర్భంగా... సిపిఐ రాష్ట్ర కార్యవర్గ



సభ్యుడు చంద్రశేఖర వ్యాఖ్య. సిపిఐ 99వ వ్యవస్థాపన దినోత్సవం నేరేడుచర్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర మాట్లాడుతూ దోపిడీ నుండి శ్రామిక వర్గం విముక్తి పొందే వరకు మే మళ్లీ మళ్లీ తలెత్తుతూనే ఉంటామని, 1917 రష్యాలో విజయవంతమైన అక్టోబర్ సోషలిసుట మహా విప్లవ ప్రభావంతో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆవిర్భవించింది అని, భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొంటూ రైతులు, బడుగు బలహీన వర్గాల మహిళలు కార్మికులు, పేద,మధ్య తరగతి ప్రజానీకం కోసం మహోజ్వల పోరాటాఉ చేసిన చరిత్ర సిపిఐది అని, దున్నేవానికే భూమి నినాదంతో తెలంగాణ సాయుధ పోరాటం చేసి పది లక్షల ఎకరాలను పేదలకు పంచిన చరిత్ర సిపిఐది అని, దేశ సమగ్రత కోసం మా దేహం ముక్కలైన ఈ దేశాన్ని ముక్కలు కానివ్వం అంటూ దేశ వ్యతిరేక చర్యలకు పాల్ప డుతున ఉగ్ర మూకలకు అడ్డుగా నిలిచింది సిపిఐపార్టీ అని, చట్ట సభలలో సీట్లు ఓట్లు ఉన్నా లేకపోయినా శ్రామిక జనావళి కోసం నిరంతరం పోరేడేది కమ్యూనిస్టు పార్టీ ఒక్కొటేనని, నేడు పెట్టుబడిదారి విధానం ఎంత ప్రమాదకరమైందో ప్రజల బతుకుల ఎలా ఉన్నాయో బారత దేశ ప్రజలు చవి చూస్తున్నారని, భవిష్యత్తు కమ్యూనిజానిదే అని ప్రజలు నమ్మే రోజు మందుంది అని ఆయన అన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు, ఏఐటియూసీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాసరావు, మండల సిపిఐ కార్యదర్శి యల్లబోయిన, సింహాద్రి పట్టణ సిపిఐ కార్యదర్శి కత్తి శ్రీనివాస రెడ్డి, సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అమరారపు పున్నయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రావుల సత్యం, మహిళా సమాఖ్య జిల్లా వర్కింగ్ ఎ.లక్ష్మి పాల్గొన్నారు.

**రామన్నపేట :** సిపిఐ పార్టీ 99వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు.



ఈసందర్భంగా బుధవారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నరసింహ సిపిఐ జెండా ఎగరవేశారు. ఆనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తర ప్రదేశ్ లోని కాన్పూర్ పట్టణంలో కొంత మంది ఆధ్వర్యంలో సిపిఐ పార్టీని స్థాపించిరని, ఆయన అన్నారు. సిపిఐ పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహించి ఆనాటి దేశ స్వాతంత్రం సమరం కోసం మొట్టమొదటి పోరాట యోధుడు భగత్ సింగ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటం చేయడం జరిగిందని, ఊట్కూరి నర్సింహా అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీ యూసీ నాయకులు గొరిగి నరసింహ, సిపిఐ పట్టణ కార్యదర్శి శివరాత్రి సమ్మయ్య, నాయకులు ఊట్కూరి భగవంతం, రచ్చ యాదగిరి, ఊట్కూరి కృష్ణ, కూనూరు లక్ష్మణ్, ఏనుతల రమేష్, జగన్నాథం, గాలయ, ఎస్.ఎన్.చారి, సింద్దం మల్లేశం, మీసం యాదగిరి, తోటకూర అంజయ్య, బండ స్వామి, మోటే నగేష్, కర్రె మల్లయ్య, దస్తగిరి, కలీం, గోషిక నవీన్, మోటే బక్కులు తదితరులు పాల్గొన్నారు.

**తుర్కపల్లి ః** తుర్కపల్లి మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ 99వ ఆవిర్భావ



దినోత్సవం సందర్భంగా సీపీఐ పార్టీ జెండాను మండల కార్యదర్శి సిలివేరు దుర్గయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 సంవత్సరాల క్రితం ప్రజల హక్కుల కోసం 1925 డిసెంబర్ 26 న కాన్పూర్లో పురుడు పోసుకున్న ఎన్నో నిర్భంధాలు, నిషేధాలు, కుట్ర కేసులు ఎదుర్కొని దేశ సమైక్యతకు, సమగ్రతకు, పరిరక్షణకు లౌకికవాదాన్ని, కాపాడుకునేందరుకు భారత కమ్యూనిస్టు పార్టీ పాటుప డిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు గుంటిపల్లి సత్తయ్య, కార్యవర్గ సభ్యులు వల్లపు భగవంతు, బొట్టు భూమయ్య, యాదగిరి పాల్గొన్నారు.

**మోత్కూర్ ః** భారత కమ్యూనిస్టు పార్టీ 99వ వార్షికోత్సవాన్ని మంగళవారం సిపిఐ



ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని కేఆర్ భవనం ముందు సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి జెండా ఎగురవేశారు. అనంతరం చేనేత కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాశికంటి లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నదని, ఆనాడు దేశ స్వాసంత్ర సమరం కోసం పోరాట యోధుడు భగత్ సింగ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర పోరాటం చేయడం జరిగిందని, రాజభరణాలు రద్దు కోసం భూసంస్కరణ చట్టం తీసుకురావడంలో సిపిఐ పార్టీ పోరాటం నిర్వహించినట్లు వివరించారు. యువతీ, యువకులు, మేధావులు కమ్యూనిస్టు పార్టీలో చేరి ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, పట్టణ శాఖ కార్యదర్శి పుల్కరం మల్లేష్, చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు పోదం కన్నయ్య పెండె వెంకటేశ్వర్లు, తాడూరు లక్ష్మీనర్సయ్య, గొలుసుల యాదగిరి, కడమంచి వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించి వేలాదిమంది కార్యకర్తలను త్యాగం చేసిన చరిత్ర సిపిఐ పార్టీది అని సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు అన్నారు. చౌటుప్పల్ పురపాలక కేంద్రంలో సిపిఐ 99వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలకు ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు పాల్గొని సిపిఐ పార్టీ జెండాను మంగళవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ పార్టీ 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ లోని కాన్పూర్ పట్టణంలో ఏర్పడిందని తెలిపారు. నాటినుండి నేటి వరకు బడుగు, బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలకులకు వ్యతి రేకంగా చేసిన ఉద్యమాలలో సిపిఐ పార్టీ కార్యకర్తలు ఎంతోమంది తమ ప్రాణాలను త్యాగం చేశారని అన్నారు. పేద ప్రజలకు అండగా ఉంటూ వారి తరఫున కొట్లాడే గొంతుకగా సిపిఐ పార్టీ ఉంటుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం, బడుగు బలహీన వర్గాల, ప్రజల హక్కుల కోసం సిపిఐ పార్టీ ఎల్లప్పుడు ఉద్యమాలు చేస్తుం దని అన్నారు. నేడు తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వం ప్రజల అభీష్టం మేరకు వారికి అనుగుణంగా పనిచేయాలని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి, పట్టణ కార్యదర్శి పగిళ్ల మోహన్ రెడ్డి, కొండూరి వెంకటేష్, పిల్లి వెంకటేష్, దాసరి అంజయ్య, ఉడుత రామలింగం, టంగుటూరి రాములు, బద్దం సుధాకర్, దాసరి యాదయ్య, బిక్షపతి పాల్గొన్నారు.



# సమీక్షా సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే బాలునాయక్



దేవరకొండ, మేజర్‌న్యూస్ ః ప్రజా పాలన సమీక్షా సమావేశం సోమవారం నల్లగొండ పట్టణంలో నిర్వహించిన ప్రజాపాలనా సన్నాహక సమావేశ ంలో పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ హాజరై జిల్లా ఇంచార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. జిల్లా మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, ఉమ్మడి జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి

# కుర్చీలు, ఫ్యాన్‌లు బహూకరించిన కాసుల ఆంజనేయులు గౌడ్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలకేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయ పరిధి లోని మిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫర్నీచర్ లేక రోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రాథమిక కేంద్రం సిబ్బంది కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ దృష్టికి తీసుకరాగ వెంటనే స్పందించిన కాసుల ఆంజనేయులు గౌడ్ తన సొంత నిధుల ద్వారా 10 కుర్చీలు,ఫ్యాన్,టే బులను మిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బహూకరించి మానవత్వం చాటుకున్నారు. మానవత్వ దృక్పథంతో రోగుల సౌకర్యార్థం ఫర్నీచర్ అందజేసిన కాసుల ఆంజనేయులు గౌడ్‌కు సిబ్బంది కృతజ్ఞతుల తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కార్యదర్శి కాసుల సాయి గౌడ్, యూత్ నాయకులు ఉప్పలాంచి శ్రీకాంత్, పంజాల సదానంద్, పంజాల వేణు గౌడ్, గడ్డం రాజు, ప్రశాంత్ రెడ్డి, పాశం నరేష్, ఉపేందర్, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం



నకిరేకల్, మేజర్‌న్యూస్ ః నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని పలువురి మృతుల కుంటుంబాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. 1వ వార్డుకు చెందిన బోడ్డు చిన్న సైదులు రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి మృత దేహనికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 17వ వార్డులోని గుడిసకింది రవి అనారోగ్యంతో మృతి చెందగా వారి మృత దేహానికి పూలమాలలు వే సి నివాళులు అర్పించారు. 20వ వార్డుకు చెందిన గంగాధరి సైదులు ఇటీవల అనారోగ్యంతో మర ణించగా వారిక కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాడ సానుభూతి తెలిపారు.

# అయ్యప్ప ఆలయంలో ఘనంగా మహా మండల పూజ









కోదాడ, మేజర్‌న్యూస్ : అయ్యప్ప ఆలయంలో మహా మండల పూజ ఘనంగా నిర్వహించారు. ఐదు క్వింటాళ్ల బియ్యం దాత దంతాల నాగయ్య, దమయంతి, దంతాల శ్రీను, 20 డబ్బాల మంచినూనె దాత కౌన్సిలర్ కల్లూరి పద్మజ, సత్యనారాయణ దంపతులు హాజరై పూజల్లో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. దాతలు మారెళ్ల పుల్లారెడ్డి, నాగమణి, విజయ నర్సింహారావు, ఆలయ కమిటీ అధ్యక్షుడు రేపాల ప్రసాదరావు, చల్లా రామ్మూర్తి, బొలిశెట్టి కృష్ణయ్య, బేతవోలు గురుస్వామి, సురభి నర్సయ్య, లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, ఓరుగంటి శ్రీను, సుబ్బిశెట్టి, శ్రీను, సత్యం, రామనాధం, సైదులు, అయ్యప్ప మాలధారణ స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ సింగిల్ విండో కార్యాలయం పాలకవర్గ సమావేశం

### – సింగిల్ విండో సంఘం నూతన క్యాలెండర్ ఆవిష్కరణ



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని సింగిల్ విండో కార్యా లయ పాలకవర్గ సమావేశమును సంఘ అధ్యక్షులు చింతల దామోదర్ రెడ్డి అధ్యక్షతన మంగళవారం నిర్వహించి తీర్మానాలను ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘ ఆదాయ వ్యయాలను, జమ ఖర్చులను జులై 1 నుండి నవంబర్ 30 వరకు సంఘ కార్యదర్శి చదివి వినిపించగా ఏకగ్రీవంగా తీర్మానించారు. సంఘం ద్వారా 15 వరి ధాన్యం కేంద్రాలను ఏర్పాటు చేసి 2198 మంది రైతుల నుండి 1,81, 460 క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేసి ఆయా రైతులకు నగదును ఆన్‌లైన్ ద్వారా చెల్లించినది తీర్మానించారు. సంఘం ఆధ్వర్యంలో ఎస్.లింగోటం గ్రామం లో నూతనముగా 500 మెట్రిక్ టన్నుల గోదావరి నిర్మాణం చేయుటకు తీర్మానిం చారు. చౌటుప్పల్‌లో నూతనంగా నిర్మించిన 750 మెట్రిక్ టన్నుల గోదాముకు ప్రహరీ గోడ నిర్మాణం చేయుటకు తీర్మానించారు. అనంతరం 2024 నూతన సంవత్సర సంఘం క్యాలెండర్ను సంఘ సభ్యుల చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, వైస్ చైర్మన్ చెన్నకొని అంజయ్య, డైరెక్టర్లు బోరెం నర్సిరెడ్డి, గుండెబోయిన రూపమ్మ, దొడ్డి శ్రీశైలం, భాతరాజు సాయిలు, దౌడీ బాలరాజు, దుబ్బాక శశిధర్ రెడ్డి పాల్గొన్నారు.

# విక్రమ్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే

తుంగతుర్తి, మేజర్‌న్యూస్ : తుంగతుర్తి మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన సీనియర్ రాజకీయ నాయకులు దాయం విక్రమ్ రెడ్డిని తుంగతుర్తి ఎమ్మె ల్యే మందుల సామెల్ మంగళవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి యోగక్షేమలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామానికి చెందిన కొన్ని సమస్యలను దృష్టికి రాగా సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు



పరిష్కరించాలని కోరారు. ముఖ్యంగా ఎస్సీ కొత్త కాలనీలో 32 కె.వి విద్యుత్తు లైను వెళుతుండడంతో అట్టి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సంబంధిత విద్యుత్ శాఖ డిఇతో మాట్లాడి వెంటనే సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఎమ్మెల్యే వెంట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్,గ్రామ శాఖ అధ్యక్షులు సగ్గం నరసయ్య, రేతినేని శ్రీనివాస్, ఓరుగంటి సత్యనారాయణ, దాయం ఝాన్సీ రెడ్డి,ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు తప్పెట్ల శంకర్,పులిగుజ్జ నరస య్య, మురుగుండ్ల వీరయ్య, పులిగుజ్జ యాకయ్య, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శ ఆధ్యాత్మికవాది కామ్రేడ్ వెంకటరెడ్డి

### రాష్ట్ర రైతు సంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్

హుజూర్‌నగర్, మేజర్‌న్యూస్ ః ఆదర్శ ఆధ్యాత్మికవాది కామ్రేడ్ పశ్య వెంకటరెడ్డి అని రాప్రట రైతుసంఘం ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ, సిపిఐ కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం అకాల మృతి చెందిన కామ్రేడ్ పశ్య వెంకట్‌రెడ్డి మృతదేహంపై సిపిఐ పార్టీ జెండాను కప్పి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరంభం నుండి అంతం వరకు నమ్ముకున్న ఎర్రజెండా నీడన నిలిచి పేదల అభ్యున్నతికి కృషి చేసిన నాయకుడు పశ్య వెంకటరెడ్డి అన్నారు. విలక్షణ నాయకుడు అన్నారు. నిత్యం పేదల ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేశాడని అన్నారు. సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన నివాళి కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, అనంతు మల్లేశ్వరి, ఉస్తెల నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరాముడి ఆలయ నిర్మాణంతో కోట్లాది ప్రజల కల నెరవేరింది





నేరేడుచర్ల రూరల్, మేజర్‌న్యూస్ ః వందల సంవత్సరాలుగా కలలు కంటూ ఎదురు చూస్తున్న భారతీయ ప్రజల కలలు సహకారమై శుభదినం, శ్రీరామ జన్మభూమి అయోధ్యలో శ్రీ సీతారామా భవ్య ఆలయ నిర్మాణంతో భారతీయ ప్రజల కలలు నెరవేరయని తెలంగాణ ప్రాంత సహకార్యవాహ యాత్రా నర్సింగ రావు అన్నారు. వేద మంత్రాల మధ్య పూజలు పూజలు నిర్వహించిన అయోధ్య రామయ్య తండ్రి లక్షింతల కళాశాలు సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల పట్టణంలో మంగళవారం అంగరంగ వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. స్థానిక శ్రీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర ఆలయంలో శ్రీ ఆంజనేయ స్వామి సాక్షిగా అయోధ్య రామయ్య తండ్రి అక్షింతల కళాశాలను ఆలయ పూజారులు పూజలు నిర్వహించారు. పూలతో అలంకరించిన రథంపై పురవీధులలో ఊరేగించారు. కోలాటాలతో మహిళల కోటాటం ఆకట్టుకుంది. సన్నాయి వాయిద్యం డీజేలతో జైశ్రీరామ్ నినాదాలతో చక్కటి భక్తి పాటలతో రామయ్య తండ్రి భక్తి పాటలతో పుర ప్రముఖులు కదం తొక్కారు. ఈ కార్యక్రమంలో రాచకొండ శేఖర, మెట్టు వేణుగోపాల్ రెడ్డి, కొనతం సత్యనారాయణరెడ్డి, నాగండ్ల శ్రీధర్, కొనతం ఆదిరెడ్డి, రాచకొండ రామన్న, చల్లా శ్రీలతరెడ్డి, బాల వెంకటేశ్వర్లు, ధూళిపాల ధనుజయ నాయుడు, సంకల మద్ది సత్యనారాయణ రెడ్డి, కొనతం నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# చింతపల్లి సాయి సన్నిధిలో శ్రీ దత్తాత్రేయ సహస్ర లక్ష పుష్పార్చన

## వైభవంగా దత్త జయంతి వేడుకలు





చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి సాయి సన్నిధిలో మంగళవారం దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ స్వామికి సహస్ర లక్ష పుష్పార్చన పూజ కార్యక్రమం నిర్వహించారు. హెూమ కార్యక్రమాన్ని నిర్వహించారు. దత్తాత్రేయ జయంతి సందర్భంగా సాయినాధునికి 1008 కలశాలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మంచికంటి ధనుంజయ మాట్లాడుతూ 350 గోవులతో గోశాల నిర్మించామని, ఇది దాతల సహకారంతో నిర్వహిస్తున్నామని, అదేవిధంగా సాయి సన్నిధికి ఎనిమిది ఎకరాల భూమి తీసుకున్నామని దీని నిర్వహణకు దాతల సహకరించాలని ఆయన కోరారు. 1116 రూపాయలు చెల్లిస్తే వారి పేరు మీద ఒక గజం స్థలం ఇస్తామని వారు తెలిపారు. అదేవిధంగా ప్రతిరోజు వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఇది నిరంతర ప్రక్రియ అని ఆయన అన్నారు. దత్తాత్రేయ జయంతి సందర్భంగా సాయినాధునిక ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గోశాల అభివృద్ధి కొరకు ప్రతి ఒక్కరు సహకరించాలని చైర్మన్ కోరారు. ఈ పూజా కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే ప్రజాపాలన పై ఏర్పాట్లు పూర్తి

## ఎంపీడీవో ఆర్.భాస్కర్



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీ పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి, క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఆదేశానుసారం ప్రజల వద్దకే ప్రజా పాలన పై ఏర్పాట్లు పూర్తి చేసినట్లు మండల అభివృద్ధి అధికారి ఆర్.భాస్కర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజా పాలన ఈనెల 28న ప్రారంభమై జనవరి 6వ తేదీ ముగిస్తుందన్నారు. ఈ ప్రజా పాలనలో ప్రజల నుంచి మహాలక్ష్మి, రైతు భరోసా, గృహజ్యోతి, ఇందిరమ్మ ఇల్లు, చేయూత పథకాలకు సంబంధించిన దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో 4 గురు మండల అధికారుల బృందాలు దరఖాస్తుల స్వీకరణను, గ్రామ సభల నిర్వహణను పర్యవేక్షిస్తుంది అని తెలిపారు. తహసీల్దార్, మండల అభివృద్ధి అధికారి, మండల పంచాయతి అధికారి, సూపరింటెండెంట్ మండల పరిషత్‌ల ఆధ్వర్యంలో నాలుగు టీములు పని చేస్తాయన్నారు. ఒక్కో టీమ్‌లో 3-4 అధికారులుంటారన్నారు. ఇందులో ఒకరు రెవెన్యూ నుండి ఒకరు పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి నుండి, ఒకరు ఇంజనీర్ (పిఆర్, ఆర్‌ఆర్‌బ్ల్యూఎస్, ఇరిగేషన్ ఆర్‌అండ్‌బి, ఎలక్ట్రిక్) ఒకరు ఐసీడీఎస్ నుండి సభ్యులు ఉంటారన్నారు. ఈ బృందంలో సభ్యులంతా కలిసి రోజూ వారిగా వారికి కేటాయించిన గ్రామంలో ప్రజా ప్రతినిధిలతో కలిసి సమావేశం జరిపి ప్రజా పాలన లక్ష్యాలు తెలుపుతారన్నారు. ప్రజా పాలన ఈనెల 28న చలమెడ, కల్వకుంట్ల, పలివెల కల్వలపల్లి 29న చీకటిమామిడి, కొంపెల్లి, కచాలపురం, 30న దుబ్బకాలువ, చోల్లేడు, రత్తిపెల్లి, జనవరి 2న గంగోరిగూడెం, కిష్టాపురం, గుండ్లోరి గూడెం, జమస్తాన్‌పెల్లి 3న గూడపూర్, రావిగూడెం, సోలిపురం, వెలమకన్నె,4న సింగారం పులిపల్పుల, కొరటికల్ 5న ఇప్పర్తి ఉకొండి కోతులారం వెలగల గూడెం 6న జక్కల వారి గూడెం మునుగోడు గ్రామాలలో గ్రామపంచాయతీలలో ప్రజాపాలన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. మునుగోడు మండలం లో దాదాపు 12500 కుటుంబాలు ఉన్నాయి. అని 27 గ్రామ పంచాయతీలున్నాయి. తేదీ:28-12-2023 నుండి తేదీ 06-01-2024 వరకు పూరించిన దరఖాస్తులు అన్ని గ్రామ పంచాయతీలలో స్వీకరిస్తారనీ తెలిపారు. ఖాళీ దరఖాస్తులు 27వ తేదీ సాయంత్రం నుండి అన్ని గ్రామ పంచాయతీలలో లభ్యమవుతాయనీ పేర్కొన్నారు.

# మూఢత్వానికి పరాకాష్ట

నల్గొండ, మేజర్‌న్యూస్ ః భారతీయ జనతా పార్టీకి చెందిన భోపాల్ ఎంపీ సాధ్వీ ప్రజ్ఞాసింగ్ ఠాకూర్ మళ్లీ రెచ్చిపోయారు. అజ్ఞానాన్ని, అశాస్త్రీయతను, మూఢనమ్మకాలను, అబద్ధాలనూ ప్రచారం చేయడంలో పేరు గాంచిన ప్రజ్ఞాసింగ్ ఇప్పుడు చేతబడులపై పడ్డారు. ఇటీవల మరణించిన తమ పార్టీనేతలు అరుణ్‌జైట్లీ, సుష్మస్వరాజ్‌లు ప్రతిపక్షాలు చేసిన చేతబడుల కారణంగానే చనిపోయారని ఆమె శెలవిచ్చారు. సోమవారం భోపాల్‌లో జరిగిన జైట్లీ సంతాపసభలో ఆమె మాట్లాడుతూ "మీరు నమ్మండి.. నమ్మకపోండి.. నేను చెప్పింది నిజం.. జరిగిందదే.. ప్రతిపక్షాల చేతబడుల కారణంగానే జైట్లీ, సుష్మలు మరణించారు' అని స్పష్టం చేశారు. తాను పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో ఉండగానే ఓ సాధువు "చెడుకాలం రాబోతున్నందున జాగ్రత్తగా ఉండాలని" హెచ్చరించారనీ, అయితే తాను ఆవిషయం మరచిపోయాననీ జైట్లీ, సుష్మ మరణాల తరువాత స్వామీజీ చెప్పిన సంగతి తనకు గుర్తుకొచ్చిందనీ ప్రజ్ఞా చెప్పుకొచ్చారు. ఇలాంటి అసత్యాలను, మూఢనమ్మకాలను ప్రచారం చేయడం ప్రజ్ఞాకు కొత్తేమీ కాదు. తన ఎన్నికల ప్రచార సమయంలోనే ఆమె "మాలేగావ్ పేలుళ్ల కేసులో నన్ను అరెస్టు చేసిన ఏటీఎఫ్ చీఫ్ హేమంత్ కర్కరే నా శాపంతోనే మరణించారు" అన్నారు. ఆమె మాటలపై అప్పుడు దేశ వ్యాప్తంగా పెద్ద దుమారం రేగినా, ఆమె తీరు మాత్రం మారలేదు.. అయినా, ఇలా మూఢనమ్మకాలను ప్రచారం చేయడం, అందునా ఓ అత్యున్నత చట్టసభకు చెందిన ప్రజాప్రతినిధిగా ఈ ప్రచారం చేయడం రాజ్యాంగ వ్యతిరేకం, చట్టవిరుద్ధమని తెలిసినా బిజేపీ ఆమెపై ఎలాంటి చర్యా తీసుకోవడం లేదు. ప్రభుత్వం కూడా ఆమె నోటికి అడ్డుకట్ట వేయడం లేదు. పైపెచ్చు ప్రజ్ఞాసింగ్ సహచర ఎంపీ సాక్షి మహరాజ్ లాంటి వాళ్ళు ఆమెను బహిరంగంగా వెనకేసుకు వస్తున్నారు. ప్రోత్సహిస్తున్నారు. జేజేలు పలుకుతున్నారు.

ఈ మూఢత్వం కేవలం వ్యక్తులకు మాత్రమే పరిమితమైనది కాదు. వాస్తవానికి కమలనాథుల భావజాలమే అశాస్త్రీయతపై ఆధారపడినది. బీజేపీ ప్రచారం చేసే భావజాలంలో శాస్త్రీయత మచ్చుకైనా కనిపించదు. ఆ అశాస్త్రీయ భావజాలాన్ని మనస్ఫూర్తిగా నమ్ముతున్నారు కాబట్టే ప్రధాని మోడీ సైతం "మనకు ప్లాస్టిక్ సర్జరీ పురాణకాలంలోనే ఉంది. కాబట్టే గణేశుడికి ఏనుగు తలను అద్భుతంగా అతికించడం జరిగింది" అని పబ్లిక్‌గా ప్రవచించారు. ఒక ప్రజాస్వామ్య దేశపు ప్రధాని ఇంత అశాస్త్రీయతను ప్రచారం చేయడాన్ని చూసి ప్రపంచమే విస్తుపోయింది. అయినా బీజేపీ మోడీనే వెనకేసుకు వచ్చింది. ఆ బాటనే నడుస్తోంది. సాక్షాత్తూ దేశ ప్రధానే అలా మాట్లాడటం చూసి ప్రజ్ఞాసింగ్ లాంటి వారు మరింతగా రెచ్చిపోతున్నారు. పచ్చి అబద్ధాలను, మూఢనమ్మకాలను ప్రచారంలో పెడుతున్నారు.

మూఢత్వాన్ని నమ్మడం మూర్ఖత్వం. మూఢత్వాన్ని ప్రచారం చేయడం నేరం. నేరస్వభావులు మాత్రమే ఈ పని చేస్తారు. ప్రజలను మూఢత్వంలో ముంచి మత మనుగడ సాగించుకునేందుకు ఆరాటపడతారు. ఇప్పుడు కమలనాథులు ఆపనే చేస్తున్నారు. అబద్ధాలతో, అభూత కల్పనలతో, అశాస్త్రీయతతో ప్రజలను మభ్యపెట్టి, మాయచేసి, ఆశపెట్టి, భయపెట్టి తమ వెనకాల సమీకరించుకుంటున్నారు. అలా సమీకరించుకున్న జనాన్ని ఓట్లుగా మార్చుకుని రాజ్యమేలుతున్నారు. పాలకులు ఎవరైనా హేతుబద్ధ భావజాలాన్ని ప్రచారం చేయాలని రాజ్యాంగం నిర్ధేశిస్తున్నా, మూఢ నమ్మకాలను ప్రచార చేయడం నేరమని చట్టం స్పష్టం చేస్తున్నా మోడీ నుంచి ప్రజ్ఞాసింగ్ వరకు కమలనాథులంతా ఎందుకిలా ప్రవర్తిస్తున్నారు. ఎందుకంటే ప్రజల దృష్టిని, ఆలోచనలనూ ప్రక్కదారి పట్టించేందుకు. భారత ఆర్థిక వ్యవస్థను ప్రయివేట్, విదేశీ బహుళజాతి సంస్థల చేతుల్లో పెడుతున్న కారణంగా నేడు ప్రజలలో ఆకలి, అశాంతి పెరిగిపోతున్నాయి. ప్రజల ఆలోచనలను ఆవైపు నుంచి మళ్లించకుంటే వాళ్ళు తిరగబడడం ఖాయం. అప్పుడు మొదటికే మోసమొస్తుంది. ప్రజల ఆలోచనలను మొద్దుబార్చేందకు, దారితప్పించేందు మూఢత్వమే మేలైన మార్గం. అందుకే ఆ మార్గాన్ని ఎంచుకున్నారు.

అవును! ఇదంతా ఎవరో ప్రజ్ఞాసింగ్ లాంటి కొందరు వ్యక్తులు చేస్తున్న నేరం కాదు. ఇదొక వ్యవస్థీకృతఎత నేరం. చాలా పద్ధతిగా, పకడ్బందీగా, జాగ్రత్తగా, సంస్థాగతంగా చేస్తున్న వ్యవస్థీకృతఎతం నేరం. ఇందులో ప్రజ్ఞా సింగ్ లాంటి వాళ్ళు తెరముందటి పాత్రధారులు. ఇలాంటి సుశిక్షుతులైన పాత్రధారులు ఇప్పుడు మన దేశంలో తెరముందు, వెనుక లక్షల మంది ఉన్నారు. వీరి చేతుల్లోనే ప్రజలల్లో శాస్త్రీయ, హేతువాద భావజాలన్ని పెంచి, వారిముందు వెలుగు దారులు పరవాలని ప్రయత్నిస్తున్న కల్బుర్గీ, దబోద్కర్ లాంటి మానవతా మూర్తులు దారుణంగా చంపబడుతున్నారు.

శాస్త్రీయతకు, హేతువుకు తమ భావజాలం చుక్కెదురని, ప్రజలు మూఢత్వాన్ని వీడితే తాము మనుగడ సాగించడం అసాధ్యమనీ కమలనాథులకు, వారి సోదరులైన సంఘ్ పరివార్ శక్తులకూ మాబాగా తెలుసు. కాబట్టే, అనుక్షణం ప్రజలను మూఢత్వంలో ముంచేందుకు ప్రయత్నిస్తున్నారు. వీరిని ఎదుర్కోకుంటే, ప్రజలనుంచి వీరిని వేరు చేయకుంటే ఈ దేశం చీకటి యుగంలోకి తిరిగి పయనిచడం తథ్యం. ఈ నేపథ్యంలో ఈ ప్రజా వ్యతిరేక శక్తులను ప్రతి చోట, ప్రతిఘటించడం ప్రగతిశీల శాస్త్రీయ శక్తుల కర్తవ్యం.

# ద్వంద్వ నీతి

హాలియా, మేజర్‌న్యూస్ ః కేంద్రంలో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్‌షాల రాజకీయ విన్యాసాలు ఆందోళనకరం. ప్రజా పరిపాలనను గాలికొదిలేసి, కార్పొరేట్లకు మద్దతునివ్వడం, వారి అడుగులకు మడుగులొత్తుతూ రూపొందించిన చట్టాలను యిష్టారాజ్యంగా రద్దుచేస్తూ రాజకీయకద్రకు శ్రీకారం చుట్టారు. ప్రజల భావోద్వేగాలతో ఆటలాడుతూ ప్రమాదకర చర్యలకు పూనుకుం టున్న వైనానికి, ప్రస్తుతం దేశంలో చోటుచేసుకుంటున్న రాజకీయ పరిణామాలే ప్రత్యక్ష సాక్ష్యం. మతం పేర సామాన్య ప్రజల మధ్య విభేదాలు సృఎష్టించి, విభజించి పాలించే బ్రిటిష్ రూల్‌ను కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నది. తెలుగు రాష్ట్రాల పాలకపార్టీలు ఈ ప్రమాదాన్ని గుర్తించకపోవడం చాలా బాధాకరం. ముఖ్యంగా టీఆర్‌ఎస్ విషయానికొస్తే, ఎన్నికల ముందు ఒకలా, తర్వాత మరోలా వ్యవహరిస్తున్నది. దేశానికి ప్రమాదకర శక్తులు బీజేపీ, కాంగ్రెస్‌లేనని చెప్పిన టీఆర్‌ఎస్ స్వరంలో మార్పు స్పష్టంగా వినిపిస్తున్నది. కేంద్రంలోని బీజేపీ సర్కార్ రాష్ట్రాల హక్కులు, అధికారాలను సైతం తనకు దఖలు పరుచుకునే ప్రయత్నంలో అనేక చట్టాలను ఏకపక్షంగా రద్దుచేసింది.

ప్రత్యేక ప్యాకేజీ కోరుతున్న తెలంగాణతోపాటు ప్రత్యేక హోదా ఆశిస్తున్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు పార్లమెంటులో కాశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తున్న 370 ఆర్టికల్‌ను ఎత్తేయడానికి మోడీ సర్కారుకు తోడ్పడ్డాయి. తద్వారా తాము కూర్చున్న కొమ్మను తాము నరుక్కోవడమే అయ్యింది. ఇలా అనేక ప్రజా వ్యతిరేక బిల్లులు, రాష్ట్రాల హక్కులను హరించే చర్యలకు బీజేపీ ప్రభుత్వానికి పార్లమెంటులో తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు రెండూ మద్దతునిచ్చాయి. ప్రధానంగా సమాచార హక్కు చట్టం కోరలు పీకేసీ, తాము ఆడిందే ఆటా పాడిందే పాటగా ప్రభుత్వాన్ని నడపాలని భావించారు మోడీ, షా ద్వయం. టీఆర్‌ఎస్, వైసీపీల మద్దతును కూడగట్టుకుని ప్రజావంచకంగా వ్యవహరించారు. ఆ బిల్లు సవరణతో ఆర్టీఐ కమిషనర్ల వ్యవహారాలకు సంబంధించిన అధికారాన్ని రాష్ట్రాలు కోల్పోయాయి. కమిషనర్ల జీతభత్యాలను నిర్ణయించడంతోపాటు, ఆ పోస్టుల పదవీకాలాన్ని ఎప్పుడంటే అప్పుడు కుదించే అధికారం, కమిషనర్లను యిష్టారాజ్యంగా తొలగించే, మార్చే అధికారాన్నీ కేంద్రం తన గుప్పిట్లో పెట్టుకుంది. రాజ్యసభలో సమాచార బిల్లును సెలెక్ట్ కమిటీకి పంపాలని కోరిన టీఆర్‌ఎస్, ఆ తర్వాత లోక్‌సభలో మాటమార్చి యూటర్న్ తీసుకుని బీజేపీకి ఓటేసింది. అంటకాగింది. తలొంచింది. ప్రశ్నించడం మానేసింది.

ప్రజాస్వామ్యానికి పట్టుగొమ్మయిన హైదరాబాద్‌లోని ధర్నాచౌక్‌ను రద్దు చేయడం ద్వారా టీఆర్‌ఎస్ నియంతృఎత్వ పోకడలను తనంతట తాను బయటపెట్టుకుంది. దీనిపై ప్రజాఉద్యమాలు వెల్లువెత్తి ధర్నాచౌక్ తిరిగి తనగొంతును వినిపిస్తున్నది. తాజాగా టీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు రాష్ట్ర రాజధానిలో జరిగిన ఒక సభలో మాట్లాడుతూ "ప్రశ్నించే హక్కు.. ప్రాథమిక లక్షణం" అని వ్యాఖ్యానించారు. మరో అడుగు ముందుకేసి "నాతో ఉంటే దేశభక్తుడు.. లేకుంటే దేశద్రోహి ముద్ర" అనే రీతిలో బీజేపీ నేతృఎత్వంలోని ఎన్డీయే సర్కారు వ్యవహరిస్తున్నదని కూడా విమర్శించారు. మంచిదే.

# మాజీ మంత్రిని, నకిరేకల్ ఎమ్మెల్యేను కలిసిన సర్పంచ్



నూతనకల్, మేజర్‌న్యూస్ : మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను మండల పరిధిలోని లింగంపల్లి గ్రామ సర్పంచ్ గోరుగంటి ఉషారామ్ కిషన్ రావు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛమును అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారినీ కాంగ్రెస్ మేనిఫెస్టోలోని 6 గ్యారంటీ పథకాల అమలును నెరవేరుస్తూ ప్రతి లబ్ధిదారునికి పథకాలను అందేలా చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# వాహనదారులు నియమ నిబంధనలు తప్పని సరిగా పాటించి ప్రమాదాలను నివారించాలి

## ఎస్ఐ చందా వెంకటేశ్వర్లు



మునుగోడు, మేజర్‌న్యూస్ : శీతా కాలం ఉన్నందున వాహనదారులు ఉదయం వేళలో మంచు కురుస్తున్నందున యాక్సిడెంట్లను తప్పించుటకు ఈ క్రింది నియమ నిబంధనలు పాటించవలెను. హెడ్‌లైట్స్‌ని తక్కువ లెవెల్లో రోడ్డుమీద ఫోకస్ అయ్యే విధంగా పెట్టుకోవాలి అని కోరారు. స్పీడుని తగ్గించుకోలన్నారు. రోడ్డుమీద ప్రయాణించేటప్పుడు వెళ్లే లైన్‌లోనే వెళ్లాలి. రోడ్డు మధ్యలో ఉన్న డివైడ్ లైన్‌ని క్రాస్ చేసి వెళ్ళరాదు అన్నారు. ఇండికేటర్‌ని తప్పనిసరిగా ఉపయోగించుకోవాలి కోరారు. వాహన దారులు విండోస్‌ని క్లియర్‌గా ఉండేటట్లు చూసుకోవాలి అన్నారు. ఏసి ఈటర్‌ని ఆన్‌లో పెట్టుకోవాలి అని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఓవర్టేక్ చేయవద్దు అన్నారు. వెహికిల్ వెహికిల్స్‌కి మధ్యన డిస్టెన్స్‌ని పాటించాలి కోరారు. డ్రైవింగ్ చేసే క్రమంలో దృష్టి అంతా కూడా రోడ్డు మీదనే ఉంచాలన్నారు. అలాగే ప్రతి వాహన దారుడు ఈ క్రింది నియమాలు పాటించవలెను. డ్రైవింగ్ లైసెన్స్ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదనీ కోరారు. ఈ నియమ నిబంధనలు పైన తెలిపిన విషయాలు పాటించని వారి పై కఠిన చర్యలు తీసుకొనబడును అని హెచ్చరించారు.

# కమ్యూనిస్టులు ఓడిన గెలిచిన ప్రజల పక్షమే

## సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు

నడిగూడేం,మేజర్‌న్యూస్:కమ్యూనిస్టులు ఓడిన గెలిచిన ప్రజల పక్షమే నని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బుర్రి శ్రీరాములు అన్నారు.మంగళవారం మండల కేంద్రం లోని సిపిఎం పార్టీ కార్యాలయం లో నిర్వహించిన మండల కమిటీ సమావేశం లో మాట్లాడారు.ఎన్నికల్లో వచ్చిన ఫలితాలను సమీక్షించుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేందుకుకృషి చేయాలన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీలు డబ్బు, మద్యం పంపిణీ చేసి ఓటర్లను ప్రలోభాలకు గురి చేసాయన్నారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లో డబ్బులు పంచకుండా ఓట్లు పొందిన పార్టీ సిపిఎం పార్టీ అన్నారు.ప్రజా,కార్మిక రైతాంగ సమస్యలను పరిష్కరించకపోతే ప్రజలతో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కన్నెబోయిన సైదులు అధ్యక్షతన జరిగిన సమావేశం లో సిపిఎం మండలకార్యదర్శి బెలంకొండ సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఏనుగుల వీరాంజనేయులు, హనుమయ్య,రేఖ తిరపయ్య,మస్తాన్ ఉన్నారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజా పాలన

## బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలో ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తడక వెంకటేశం అన్నారు. మంగళవారము భూదాన్ పోచంపల్లి పురపాలక కేంద్రంలోని టూరిజం పార్కులో కాంగ్రెస్ పార్టీ పట్టణ ముఖ్య కార్యకర్తల సమావేశం పట్టణ అధ్యక్షులు భారత లవకుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేసిన ప్రతి కార్యకర్తలకు నాయకులకు వివిధ కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహం పోరాట పటిమతో భువనగిరి పార్లమెంట్ ఎన్నికలలో కూడా విజయానికి సమిష్టి కృషి చేసి భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించుకోవాలి అని కార్యకర్తలకు దిశ నిర్దేశం చేశారు. ఈ నెల 28 నుండి జనవరి 6 వరకు "ప్రజాపాలన"కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనుందని, ప్రజాపాలన లక్ష్యాలు ప్రజలకు చేరువగా పాలనను అందించటానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, అందుకే ప్రభుత్వం "ప్రజాపాలన "కార్యక్రమం చేపడుతుంది అని అన్నారు. రాష్ట్రంలోని అర్హులైన లబ్ధిదారులను దశలవారీగా నిర్ణీత కాల వ్యవధిలో సామాజిక భద్రత కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు అమలు చేస్తోందని ప్రజాపాలన లక్ష్యాలు క్షేత్ర స్థాయిలో జవాబుదారి తనం పారదర్శకతతో కూడిన మెరుగయిన పరిపాలలను ప్రజాభిప్రాయానికి, ప్రత్యేకించి నిరుపేద అణగారిన వర్గాలకు అనుగుణంగా అందించడం 6 గ్యారెంటీలను సమర్థవంతంగా అమలు చేయడం. ప్రజల ముంగిట్లో పరిపాలన తీసుకొచ్చి వివిధ సమస్యలను పరిష్కరించడం, తెలంగాణ ప్రజలకు సామాజిక న్యాయం సాధికారతలను చేకూర్చడం లక్ష్యంగా పెట్టుకోవడం జరుగుతుందని అన్నారు. ప్రతి 4నెలలకు ఒక్కసారి ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. అని ఈ కార్యక్రమంలో ప్రజల నుండి అధికారులు ఈ పథకాల దరఖాస్తులు స్వీకరిస్తారని అన్నారు. కావున ప్రజలు అవకాశం సద్వినియోగం చేసుకోవాలి అని కోరారు. ప్రతి కాంగ్రెస్ కార్యకర్త ప్రజలకు "ప్రజా పాలన"గురించి తెలియజేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు భోగ భానుమతి విష్ణు, మోటే రజిత రాజు, భారత వాసుదేవ్, గునిగంటి రమేష్ గౌడ్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు మెరుగు శశికళ, మహిళ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షురాలు కుడికాల సృజన, పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు సీత సుధాకర్, జినుకల జయసూర్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మక్తాల వెంకటేష్, తడక గౌరీ శంకర్, బండారు ప్రకాష్ రెడ్డి,కీర్తి సంజీవ, అంకం పాండు రావుల జంగయ్య, గునిగంటి వెంకటేష్, కుక్క కుమార్, మెరుగు యతినందం, కడవెరు వెంకటేష్, కర్నాటి బాలరాజు, జినుకల కుమార్, కూరపాటి బాబు, రుద్ర సూర్యప్రకాష్, గోలి యాదగిరి, జోగు శ్రీనివాస్, సయ్యద్ అజస్, రుద్ర చందు, అంకం సాయి, పెంట నవీన్, కుక్క అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# గుంటోజు జగదాంబ మృత దేహాన్ని సందర్శించిన కూరెళ్ళ నర్సింహ్మాచారి

## రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం అధ్యక్షులు

రామన్నపేట, మేజర్‌న్యూస్ : మండలంలోని ఇంద్రపాల్ నగరంలో అనారోగ్య కారణంగా గుంటోజు జగదాంబ మృతి చెందారు.విషయం తెలుసుకొని, రాష్ట్ర విశ్వకర్మ వృత్తిదారుల సంఘం అధ్యక్షులు కూరెళ్ళ నరసింహ్మా చారి, కార్యదర్శి గుంటూరు భీష్మ చారితో కలిసి గ్రామానికి విచ్చేసి జగదాంబ మృత దేహాన్ని సందర్శించి మృత



దేహంపై పుష్పగుచ్ఛం ఉంచి ఘనంగా నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు మారోజు అనంత చారి, కార్యదర్శి శానగొండ వెంకటేశ్వర్లు చారి, కూరెళ్ళ కుమార్ చారి, వెలకుర్తి జానా చారి, నరసింహచారి పాల్గొన్నారు.

# ప్రజా పాలన షెడ్యూలు విడుదల

## ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

## తాహిసిల్దార్ శంషుద్దీన్

## 28వ తేదీ నుండి 6వ తేదీ వరకు దరఖాస్తులు స్వీకరణ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : ప్రజా పాలన షెడ్యూల్ విడుదల అయిందని చింతపల్లి తహిసిల్దార్ శంషుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు. దీన్ని 34 గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 28వ తేదీ నుంచి 6వ తారీకు వరకు అప్లికేషన్లు(దరఖాస్తులు) తీసుకుంటామని వారు తెలిపారు. ఆయా గ్రామాలలో సంబంధించిన అధికారులు ఉదయము, సాయంత్రము దరఖాస్తులు తీసుకుంటామని వారు తెలిపారు.

# శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో అయ్యప్ప మాలదారులకు అన్నదానం



చౌటుప్పల్, మేజర్‌న్యూస్ : చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో శ్రీ అయ్యప్ప స్వామి మాలదారుల నిత్య అన్నదానం కార్యక్రమం లో భాగంగా మంగళవారం అయ్యప్ప మాలదారులకు చింతల సుధాకర్ రెడ్డి - శ్రావ్య దంపతులు, యాదిరెడ్డి - రాములమ్మ దంపతులు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలదారులకు అన్నదానం చేయడం మా పూర్వజన్మ సుకృతం అన్నారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్, తొర్పునూరి నర్సింహ గౌడ్, సవుడోజు మల్లేష్ చారి, కల్లెం నాగరాజు గౌడ్, చేవగొని మహేష్ గౌడ్, బత్తుల మల్లేష్ గౌడ్, చెరుకు రాము, వంగూరి శ్రీను, కొత్తోజు వెంకట్ చారి, పొల్దాస్ రాజేష్,చేవగొని గణేష్, తొర్పునూరి రవి గౌడ్, సన్నిదానం స్వాములు పాల్గొన్నారు.

# యాదాద్రీశుని సేవలో ప్రముఖులు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకున్న ప్రముఖులు రాహుల్ కష్యప్, ఐఏఎస్, సెంట్రల్ గవర్నమెంట్ జాయింట్ సెక్రటరీ మినిస్టరీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్, జక్కుల రామ్మోహన్, ఐపి ఎస్, హరీష్, ఐఏఎస్, కుటుంబ సమేతముగా శ్రీ స్వామి వారిని దర్శించుకున్నారు. అర్చకులు వేద ఆశీర్వచనం చేసి అక్షింతలు అందజేయగా సూపరింటెండెంట్ రాజన్ బాబు లడ్డు ప్రసాదం అందజేశారు.

# అంగరంగ వైభవంగా మహా చండీ హోమం



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవాలయం శబరినగర్ భువనగిరి ఆలయ చైర్మన్ బెలిదె వెంకటేష్ ఆధ్వర్యంలో 18 మండల కాలం పూజా మహోత్సవ భాగంగా పౌర్ణమి సందర్భంగా బ్రహ్మశ్రీ భాస్కరభట్ల కాశీ విశ్వనాథ్ శర్మ బ్రహ్మశ్రీ శనగొండ శివ కిరణ్ శర్మ ఆలయ ప్రధాన అర్చకులు నరేందర్ శర్మ పర్యవేక్షణలో ఉదయం గణపతి హోమం అయ్యప్ప స్వామికి కలిసాభిషేకం నవాభిషేకాలు వస్త్రాలంకరణ, మహాచండీ హోమం అంగరంగ వైభవముగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు నూనె వెంకటేశ్వర్లు, ట్రెజరర్ శ్యాంసుందర్, ఘటాని ఆలయ మాజీ చైర్మన్ మంచాల ప్రభాకర్, ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాస్, ఉప్పల రమేష్, మంచాల ఋషికేశ్, చింత రాజు, జాయింట్ సెక్రెటరీ చింతా రవి, మంచుకొండ వినోద్, రావుల శ్రీధర్, చీకటి మల్ల రాములు, ఉపేష్ చారి, ఏనుకోజి అయ్యప్ప సేవకుడు కోడిత్యాల నాగరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసినారు.

# శ్రీ వెన్నె కృష్ణుడు అలంకారంలో నరసింహుడు





యాదగిరి కొండ, మేజర్ న్యూస్ : 4వ రోజు అధ్యయనోత్సవాల్లో భాగంగా ఉదయం శ్రీ స్వామి వారు ఆలయ మాడవీధుల్లో శ్రీ వెన్నెకృష్ణుడు అలంకారం లో భక్తులకు దర్శనమిచ్చారు. ఇట్టి అలంకార సేవలో కార్య నిర్వహణాధికారి ఏం.రామ కృష్ణారావు, అనువం శిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ సహాయ కార్య నిర్వహణాధికారి, ఆలయ సిబ్బంది, మతపర సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. వెన్న ముద్ద కృష్ణుడు అలంకార సేవ విశిష్టత శ్రీకృష్ణుడు బాల్య లీలలో నవనీత చోరలీల ఎంతో ప్రతిష్టమైనది. నవవిధతత్వముల సమహారమే నవనీతము అనగా పంచభూత ములు, ప్రకృతి, బుద్ధి, మనస్సు, అహంకారము 9 ఇంటిని కలిగిన జీవుని ఉద్ధరించుటే ఈ నవనీత తత్వము శ్రీకృష్ణుడు తనకు సమర్పించిన వెన్నెను తానే స్వయంగా వివిధ పద్ధతులలో దొంగలించి దానిని అందరికీ పంచి ఆనందింప చేసిన రీతి అద్భుతమైనది. ఆల్వారాధులు ఈ లీలలో స్వామివారిని దర్శించి వారి దివ్య ప్రబంధం యందు ఎంతో గొప్పగా స్తుతించినారు. ఈ లీలలో స్వామి వారిని దర్శించిన సర్వవిధ పాపములు తొలగి ఇష్టకామ్యార్థసిద్ధి కలుగునని ఆర్యోక్తి. సాయంకాలము కాళీయ మర్ధన అలంకార సేవ లో స్వామి వారు భక్తులకు దర్శనం.

# దళిత విద్యార్థి సాయి కుమార్ మృతి పై సమగ్రవిచారణ జరిపించాలి

## నిందితులను కఠినంగా శిక్షించాలి

## సామాజిక ప్రజా సంఘాల నేతలు



నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : డిసెంబర్ 23న రాయినిగూడెం వద్ద దళిత విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన తేలిన సంఘటనపై సామాజిక ప్రజా సంఘాల అధ్యర్యంలో మంగళవారం నల్లగొండ జిల్లా ఎస్పీ అపూర్వ రావుకి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, మాల మహానాడు జాతీయ నాయకులు తాళ్లపల్లి రవి మాట్లాడుతూ ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఒకేషనల్ విద్యార్థి అన్నిమల్ల సాయికుమార్ రైలు పట్టాల పై శవమైన తేలిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొని దళిత కుటుంబానికి న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. నల్లగొండ జిల్లా కేంద్రంలో గల ఎస్సీ బాలుర (బి) హాస్టల్‌లో గత సంవత్సరం నుండి ఉంటూ కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ప్రభుత్వ ఒకేషనల్ కాలేజీలో ఇంటర్ రెండవ సంవత్సరం చదువుతున్న అనిమల్ల సాయికుమార్ దళిత విద్యార్థి రాయిని గుడెం దగ్గర రైలు పట్టాల పై (23.12. 2023) శవమై కనిపించాడన్నారు. నల్లగొండ రైల్వే పోలీ సులు కేసు నమోదు చేసి పోస్ట్‌మార్టం చేయించి శవాన్ని కుటుంబ సభ్యులకు మాత్రమే అప్పగించడం జరిగిందన్నారు. ఎవరో ఫోన్ చేస్తే రాత్రి పూట హాస్టల్ నుండి వెళ్లినట్లు తెలుస్తున్నదన్నారు. కనీసం హాస్టల్ వాచ్ మెన్ కూడా లేదని తెలుస్తుందన్నారు. అధేవిధంగా అతని చెస్ట్ పై ఎస్ అనే అక్షరం రాసి ఉందని ప్రేమ వ్యవహారంలో ఎవరైనా చంపి ఉంటారా అనే అనుమానాలుకుటుంబ సభ్యులకు తలెత్తున్నాయన్నారు. రాత్రి విద్యార్థి అక్కడ నుండి ఏలా వెళ్లాడు.? ఎవరైనా తీసుకెళ్లారా.! శవమై తేలడానికి గల కారణాలు ఏమిటో అతని తోటి స్నేహితులను,ఫోన్ కాల్ డేటాను సమగ్రంగా విచారణ చేసి బాధ్యుల పై చట్టపరమైన చర్యలు తీసుకొవాలాని కోరారు. నిరుపేద దళిత విద్యార్థి కుటుంబాన్ని తమరి ద్వారా 20 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించే విధంగా ప్రభుత్వానికి సిఫార్సులు చేసి ఆదుకోవాల్సిందిగా ఎస్పీని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి గోలి సైదులు, తెలంగాణ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు పందుల సైదులు, ఎస్సీ ఎస్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల శివకుమార్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధ్యక్షులు బకరం శ్రీనివాస్, తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు మానుపాటి బిక్షమయ్య, మాల మహానాడు జిల్లా నాయకులు చింతపల్లి బాలకృష్ణ, ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు అద్దంకి రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ చలాన్ల పై రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

## ఎస్సై సిహెచ్ నరేష్



నూతనకల్, మేజర్‌న్యూస్ : తెలంగాణ ప్రభుత్వం, పోలీస్ శాఖ ప్రకటించిన పెండింగ్ చలాన్లపై రాయితీని చలానా పెండింగ్ కలిగిన ప్రతి ఒక్క వాహన దారుడు సద్వినియోగం చేసుకోవాలని ఎస్సై సిహెచ్ నరేష్ అన్నారు. మంగళ వారం విలేకరులతో మాట్లాడుతూ డిసెంబర్ 26 నుండి ఈ రాయితీ మొదలైందని వాహనాల వారిగా ఆర్టీసీ బస్సులు, తోపుడు బండ్ల పై 90%, టూవీలర్లపై 80%, ఆటోలు, ఫోర్ వీలర్లపై 60%,భారీ వాహనాలపై 50% రాయితీ ప్రకటించినట్లు తెలిపారు.ప్రస్తుతం రాష్ట్రంలో రెండు కోట్లకు పైగా చలానాలు పెండింగ్‌లో ఉండడంతో పోలీస్ శాఖ ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు.

# మద్దిమడుగుకు బయలుదేరిన హనుమాన్ స్వాములు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామానికి చెందిన హనుమాన్ స్వాములు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగుకు బయలుదేరారు. మంగళవారం ఉదయం హనుమాన్ స్వామి దేవాలయంలో అభిషేకము, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఇరుముడు కట్టుకొని మద్దిమడుగు బయలుదేరారు. వచ్చిన భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. వచ్చిన భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. గ్రామ పెద్దలను, దాతలను సన్మానించారు. మాల్ ది రెయిన్బో స్కూల్‌కు చెందిన విద్యార్థి ఇరుముడి కట్టుకొని వెళ్లారు. ఈ సందర్భంగా 8వ తరగతికి చెందిన విద్యార్థులు పలువురు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. పోల.మనిదీప్, చందు, రాకేష్ తదితరులు ఉన్నారు.

# అయ్యప్ప మాలాధారణ భక్తులకు అన్నదానం

## అన్నదాన దాతలకు సన్మానం





కొండమల్లేపల్లి, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని శ్రీ సీతారామాంజనేయ చంద్రమౌళీశ్వర అయ్యప్ప దేవాలయ సముదాయంలో అయ్యప్ప స్వామి మాల ధారణ స్వాములకు పట్టణంలోని తోటపల్లి ఇందిరా శ్రీనివాస్, గాయత్రి పరివార్ దంపతులు ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేశారు. అన్నదాన కార్యక్రమానికి సహకరించిన దంపతులకు అయ్యప్ప మాలధారణ గురుస్వాములు వారిని శాలువాలతో సన్మానించి స్వామివారి ఆశీస్సులు సంపూర్ణం కలగాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, గురు స్వామి, తోటపల్లి కృష్ణస్వామి, జనార్ధన్ స్వామి, నగేష్ స్వామి,గణేష్ స్వామి, పలువురు మాలాధారణ స్వాములు, తదితరులు పాల్గొన్నారు.